# విలువ

## దేవినేని ఉష

"రాజేశ్వరీ! అంటూ భర్త పిలుపు వినిపించింది వంట గదిలో కొబ్బరి పచ్చడి రుబ్బుతున్న రాజేశ్వరికి

ఇక్కడ పనిలో ఉన్నాను విసుగ్గాఅరిచింది

ప్రసాదరావు వంట గదిలోకి వచ్చాడు చెమటలు కక్కుతున్న భార్యను చూసాడు

ఏమిటా కేకలు? అపసోపాలు పడుతూ పత్రాన్ని గిరగిరా తిప్పుతూ అడిగింది

ఆవిడది స్థూల శరీరం వయసు యాభై సంవత్సరాలే అయినా బాగా ఒళ్ళు రావటం చేత ఏ పనీ సులువుగా చేయలేదు దానికితోడు ఆయాసం కీళ్ళ నొప్పులు రెండు రోజులు పని చేస్తే రెండు రోజులు పడక వేయాల్సిందే

అలాటి భార్యను జాలిగా చూసాడు ప్రసాదరావు

రాజేశ్వరీ! నీకు శ్రమ తగ్గివ్వడానికి మంచి యంత్రాన్ని తెచ్చానోయి అన్నాడు

రాజేశ్వరి మూతి తిప్పింది

ఒక్క మిక్సీ కొనలేకపోయారు కానీ ఇక యంత్రాలు తెస్తారా!

అలా అనకు నువ్వు ఆ రోలు దగ్గర నుండి లేచి వాకిట్లోకి రా' పిలిచాడు

భర్త అసత్యాలు ఆడరని ఆవిడకు తెలుసు 'ఏం తెచ్చారో!' అనుకుంటూ కుతూహలంగా చేతులు కడుక్కొని లేచింది

వాకిట్లోకి వచ్చిన రాజేశ్వరికి అక్కడ కనిపించింది సన్నగా, పొడుగ్గా పాతబడి పోయిన పరికిణీ, జాకెట్‌తో నిలబడి భయం భయంగా చూస్తున్న పదిహేను ఏళ్ళ అమ్మాయి

ఎవరండీ ఈ పిల్ల? రాజేశ్వరి ఆశ్చర్యంగా అడిగింది

'ఈ అమ్మాయి పేరు సీత! నా స్నేహితుడు రాజారావు ఇంట్లో ఆరు సంవత్సరాల నుండీ పనిచేస్తోంది నీకూ తెలుసు కదా రాజారావుకు ఈ మధ్య రాజమండ్రి ట్రాన్స్‌ఫర్ అయిందని వాళ్ళు ఈ పిల్లను వాళ్ళతోనే తీసుకు వెళ్ళిపోవాలనుకున్నారు కానీ నేనే ఇక్కడకు తీసుకు వచ్చాను

ఎందుకు? భర్త మాటకు అడ్డు వస్తూ వింతగా అడిగింది

ఎందుకేమిటి? నీకా ఆరోగ్యం బాగుండదు మన పని మనిషి మానేసింది నువ్వు చాకిరీ చేసుకోలేక పోతున్నావని మన ఇంట్లో నీకు సాయంగా ఉంటుందని తీసుకు వచ్చాను

అది సరే ఈ పిల్లది ఏ కులము? విసుగ్గా అడిగింది

ప్రసాదరావు చెప్పాడు

రాజేశ్వరి అంతెత్తు ఎగిరిపడింది

వీళ్ళేదు కాని కులం దానికి మన ఇంట్లో చోటులేదు నిష్కర్షగా చెప్పేసి గిరుక్కున లోపలకు వెళ్ళిపోయింది

సీత మొహం తెల్లగా పాలిపోయింది రాజారావుదీ సీతదీ ఒకే కులం సీత తొమ్మిదేళ్ళ వయసులో అనాథ అయితే ఎవరో తెచ్చి రాజారావు ఇంట్లో పనికి పెట్టారు సీత స్వభావం చాలా మృదువైనది రాజారావు ఇంట్లో ఊడిగం చేసింది రాజారావుకు ట్రాన్స్‌ఫర్ అయింది అతని స్నేహితుడు ప్రసాదరావు సీత పనితనం, అణుకువ ఎప్పటి నుండో చూస్తున్నాడు అందుకే రాజారావును బ్రతిమాలి సీతను ఇక్కడకు తీసుకు వచ్చాడు భార్యకున్న పట్టింపులూ అతనికి తెలుసు అంతేకాదు ఆమె రోగాలు కూడా తెలుసు మడీ, దడీ అంటుంది సీతను ఒప్పుకోలేదని తెలిసినా ప్రసాదరావు సాహసించి సీతను తీసుకు వచ్చాడు

వాళ్ళకున్న ఏకైక సంతానం రవి రవి ప్రస్తుతం శ్రీహరికోటలో ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు అతను తల్లిదండ్రులు కుదిర్చిన అమ్మాయినే పెళ్ళి చేసుకున్నాడు ఆమె పేరు అరుణ వాళ్ళకు ఆరు నెలల పాప ఉంది రాజేశ్వరి కోడలిని తమతో సాటి రాగల కుటుంబంలో నుండి ఘనంగా తెచ్చుకుంది అరుణ బాగా చదువుకుంది ఆమెకు అత్తమామ లంటే విలువలేదు శ్రీహరికోటలో కాపురం పెట్టాక రవి భార్యను ఒక్కసారి ఇక్కడకు తీసుకు రాగలిగాడు అరుణ అత్తగారితో మనసు విప్పి మాట్లాడలేదు ఏరి కోరి తెచ్చుకున్న కోడలవటం వల్ల రాజేశ్వరి ఆ అమ్మాయిని నిందించ లేక పోయింది రవికూడాభార్య అడుగుజాడల్లోనే నడుస్తాడు

ప్రసాదరావు గవర్నమెంట్ ఉద్యోగి రిటైర్ స్మైటీలో ఉన్నాడు స్వంత ఇల్లు ఉంది కాస్త పొలం ఉంది ఒక్కగానొక్క కొడుకు దూరం అయ్యాడన్న దిగులు తప్ప ఆ దంపతులకు ఆర్థిక లోపం ఏమీలేదు

రాజేశ్వరి ఆరోగ్యం మంచిదికాదు భర్తకు పెట్టి తను ఇంత తినాలనుకున్నా ఆమె ఒళ్ళు అందుకు సహకరించదు మొన్నటి వరకు ఇంట్లో రాజేశ్వరికి నచ్చిన మనిషి రుక్మిణమ్మ ఇంటిపనీ, వంట పనీ చేసేది రుక్మిణమ్మ తీర్థయాత్రలకు వెళ్ళిపోయింది రాజేశ్వరి ఇరకాటంలో పడింది

* * * * *

ఆ రోజంతా సీతను వరండాలోనే ఉంచి భార్యకు ఎన్నో విధాలుగా నచ్చజెప్పాడు ప్రసాదరావు

ప్రసాదరావు మాటలు నమ్మి రాజారావు సీతను అతనికి అప్పగించి ఈ ఉదయమే తన కుటుంబంతో రాజమండ్రి వెళ్ళిపోయాడు తన మాట పోకూడదని ప్రసాదరావు ఆరాటం

రాజేశ్వరి చివరకు అంగీకరించక తప్పలేదు

ఆ పిల్ల వంట గదిలోకీ, దేవుడి గదిలోకీ రాకూడదు ఆమె చెయ్యాల్సిన పనంతా అవతలే ఉండి చేయాలి షరతుపెట్టింది

భార్య ఆమాత్రం అయినా తన మాట నిలబెట్టి నందుకు ప్రసాదరావు సంతోషించాడు

అలాగే అయినా ఆ పిల్లను నీ సుఖం కోసమే తీసుకు వచ్చాను నాకు ప్రతి రోజూ ఆఫీసుకు హడావుడీ పని సాయంకోసం తీసుకు వచ్చాను

నిజమే కానీ మనవాళ్ళ పిల్ల అయితే బాగుండేది రాజేశ్వరి గొణుక్కుంది

ఆ రోజు నుండి సీత అక్కడే ఉండిపోయింది సీత చాకులాంటి పిల్ల ఎంత పని అయినా అవలీలగా చేసేస్తుంది వాకిళ్ళు చిమ్మటం ముగ్గులు పెట్టటం అంట్లగిన్నెలు కడగటం, బట్టలు ఉతకడం, బజారు పనులు అన్నీ చేసేది అయితే రాజేశ్వరి సీత తోమిన గిన్నెలు నీళ్ళు జల్లుకుని శుద్ధి చేసుకొని లోపల పెట్టుకొనేది సీత ఉతికిన బట్ట కూడా ఆవిడ మరోసారి నీళ్ళలో ముంచి ఆరవేసేది

అయినా ఆవిడకు సీత రాక వల్ల కాస్తంత పని తగ్గి హాయిగానే ఉంది సీతను వంట గదిలోకి, దేవుడి గదిలోకి మాత్రం రానిచ్చేది కాదు సీతకు ఒక కంచం గ్లాసు ఇచ్చి ఆమెకు వరండాలోనే అన్నం పెట్టేది

ఆ రోజు రాజేశ్వరికి నూట రెండు డిగ్రీలతో జ్వరం ముంచుకొచ్చింది ఆవిడకు అది మామూలే సడన్‌గా వస్తుంది మళ్ళీ ఒకటీ రెండు రోజుల్లో చెప్పాపెట్టకుండా పారిపోతుంది

సీతను వంటింట్లోకి రానివ్వకూడదు కనుక ఆ పూట వంట ప్రసాదరావుకు తప్పలేదు ఉదయం హడావుడిగా వండి తను తిని, భార్యకు రెండు టాబ్లెట్స్ తెచ్చి ఇచ్చి వెళ్ళిపోయాడు ఆఫీస్‌కు

ఆ పగలంతా రాజేశ్వరి మంచం దిగలేకపోయింది సీతకు అన్నంపెట్టాలన్న ధ్యాసే ఆవిడకు కలగలేదు సీత వరండాలోనే ఉండిపోయింది అన్నంతినలేదు అలాటి తిరస్కారాలు ఆ పిల్లకు అలవాటే కనుక పెద్దగా బాధపడలేదు

ఆ రాత్రి వంట ప్రయత్నం మొదలుపెట్టాడు ప్రసాదరావు సీత అన్నం తిందా! అని అప్పుడు అతనికి సందేహం వచ్చింది సీతను కేకేసి అడిగాడు సీత తినలేదన్నట్టు తలూపింది ఒక పక్క జ్వరంతో ఉన్న భార్యను ఏమీ అనలేకపోయాడు పగలంతా పస్తు ఉన్నందుకు సీతమీద జాలి కలిగింది గబగబా వేడి అన్నం కూర వండి ముందు సీతకు పెట్టాడు సీత తింటుంటే ప్రసాదరావు హృదయం శాంతించింది

* * * * *

సీత ప్రసాదరావు ఇంటికి వచ్చి రెండేళ్ళు గడచిపోయాయి ఆ రెండేళ్ళలో రవి, అరుణ కూతుర్ని తీసుకొని ఒకసారి వచ్చి రెండు రోజులు ఉండి వెళ్ళిపోయారు వాళ్ళ అమ్మాయి సుష్మను ఆ రెండు రోజులూ సీతే ఎత్తుకు మోసింది సీత సుష్మను ఎత్తుకు తిప్పడం రాజేశ్వరికి నచ్చలేదు అయినా కోడలు ఆవిడ మాట లెక్కచేయ లేదు పనిపిల్ల ఇంట్లో ఉండగా పిల్లను తను ఎత్తుకోవాల్సిన అవసరం లేదంది రవి కూడా భార్యనే సమర్థించాడు రాజేశ్వరి తన గోడు

ప్రసాదరావు దగ్గర వెళ్ళబోసుకుంది

రాజేశ్వరీ! సీత ఎత్తుకుంటే సుష్మ మైలపడదు సీత కులం సుష్మకు అంటదు పిల్లను సీత మోస్తే నీకూ నీ కోడలికీ కాస్త పని సులువు అవుతుంది నచ్చ జెప్పాడు రాజేశ్వరి మూతి మూడు వంకర్లు తిప్పి అక్కడ నుండి వెళ్ళిపోయింది

★ ★ ★ ★ ★

సీత దగ్గర సోమరితనం, దొంగతనం లేవు ఆ పిల్లలో రాజేశ్వరికి నచ్చిన గుణాలు అవే ఈ రెండేళ్ళకూ సీత మరింత ఏపుగా పెరిగింది విచ్చీ విచ్చని గులాబీలోని సోయగాలు ఆ అమ్మాయిలో సంతరించుకున్నాయి

వయసు వస్తున్న పిల్లను ఎంత కాలం ఇంట్లో పెట్టుకోవాలో అని రాజేశ్వరికి దిగులుగా ఉంది సీత వంచిన తల ఎత్తదు బజారు పనులకు పంపినా ఆమె పనేదో ఆమె అంతే ఇరుగు పొరుగులు కూడా రాజేశ్వరి దగ్గర సీతను ఎంతో మెచ్చుకుంటారు సీత తమ ఇంటి పరువు తీసే రకం కాదని రాజేశ్వరి

ఇప్పుడు రాజేశ్వరి ఎక్కడికైనా వెళ్ళాలంటే సీతను వెంట పెట్టుకొని వెళ్తోంది సీత మీద ఆవిడకు కాస్త అభిమానం ఏర్పడింది

ఒకసారి ప్రసాదరావు ఆఫీసులో ప్యూన్ కారేజీకి ప్రసాదరావు ఇంటికి వచ్చి సీతను చూచాడు అతనికి పెళ్ళికాలేదు ప్రసాదరావు ద్వారా సీత గురించి అంతా విన్నాడు


పైసా కట్నం లేకుండా సీతను తను పెళ్ళి చేసుకుంటానని ప్రసాదరావును అడిగాడు ప్రసాదరావు పరమానందభరితుడై ఇంటికి వచ్చి రాజేశ్వరికి చెప్పాడు రాజేశ్వరికి ఆ వార్త ఏమంత ఆనందం కలిగించలేదు ఆవిడ ఆరోగ్యం రాను రాను క్షీణిస్తోంది సీత వెళ్ళిపోతే ఈ ఇంట్లో పని ఎవరు చేస్తారు?

ఏవండీ, ఇప్పుడేం తొందర? మరో రెండేళ్ళు ఆగండి అంది

ప్రసాదరావు తెల్లబోయాడు ఇన్నాళ్ళు ఆమె దిగులుపడింది తీరా ఇప్పుడు ఇలా మాట్లాడు తోంది ఏమిటి?

రాజేశ్వరి భర్త అనుమానం గ్రహించింది

ఏమండీ! నేను చూస్తే ఇలా ఉన్నాను మరో రెండేళ్ళు అయితే మీరు రిటైర్ అయిపోతారు అప్పుడు మనం సీత పెళ్ళి చేసి పంపేసినా ఫరవాలేదు మీరు ఇంట్లోనే ఉంటారు మనం



నిశ్చింతగా ఉంటుంది

ఏమండీ ఆ పిల్లను ఇలా మన ఇంట్లో ఎంతకాలం పెట్టుకుంటాం? అనేది ప్రసాదరావుతో

అంతా ఆ దేవుడే చూసుకుంటాడు నువ్వు ఆలోచించకు రాజేశ్వరికి నచ్చజెప్పాడు

ఎలాగో కాలక్షేపం చేయవచ్చు

రాజేశ్వరి మాటలకు ప్రసాదరావు కూడా అంగీకరించాడు సీత పెళ్ళి వాయిదా పడింది

రవికి, అరుణకు సుష్మ తరువాత ప్రమోద్ పుట్టాడు ప్రసాదరావుకు, రాజేశ్వరికి కొడుకు,

కోడలూ దగ్గరుండి సేవలు చేస్తారన్న ఆశ ఏమాత్రం లేకుండా పోయిందీ

సీత మాత్రం ఆ ఇద్దరి ముసలివాళ్ళనూ స్వంత మనుషుల్లా భావించుకోసాగింది రాజేశ్వరి వంట గదిలోకి, దేవుడి గదిలోకి రానివ్వక పోయినా, ఆవిడ ఎంత చాదస్తంగా ప్రవర్తించినా సీతే అన్ని రకాలుగా సరిపెట్టుకోసాగింది

ప్రసాదరావు మాత్రం సీతను నిజమయిన ఆదరంతో చూసుకుంటున్నాడు

★ ★ ★ ★ ★

అనుకోకుండా పిల్లలు ఇద్దరినీ తీసుకుని రవి వచ్చాడు వెంట అరుణ లేదు అతని మొహం అంతులేని బాధతో కమిలిపోయి ఉంది పిల్లలు చిక్కిపోయి బలహీనంగా కనబడుతున్నారు

తల్లి లేకుండా పిల్లలను తీసుకు వచ్చిన రవిని చూసి రాజేశ్వరి, ప్రసాదరావు ఆశ్చర్యపోయారు రవి చెప్పిన సంగతులు వింటూనే అదిరిపడ్డారు అరుణ కొంతకాలంగా ఇంటిని, పిల్లల్ని, భర్తనూ అలక్ష్యం చేసి ఒక ఛీఫ్ ఇంజనీర్‌తో ప్రేమాయణం సాగించింది రవి ఎంత చెప్పినా అహంకారంతో కన్ను మూసుకు పోయిన ఆమె మారలేదు చివరకు పది రోజుల క్రితం భర్తనూ, పిల్లల్నీ వదిలేసి అతనితో ఢిల్లీ వెళ్ళిపోయింది రవి కుంగిపోయాడు రవి ఈ పది రోజుల నుండి ఆఫీసుకు వెళ్ళటం మానేసి ఇంట్లోనే ఉండి పోయాడు చివరకు పిల్లల్ని తల్లికి అప్పగించాలని తీసుకు వచ్చాడు

కొడుకు నోటి నుండి అంతా విన్న ప్రసాదరావు, రాజేశ్వరి క్రుంగిపోయారు ఒక్కగా నొక్క కొడుకు జీవితం ఇలా అయినందుకు, ఏరి కోరి తెచ్చుకున్న ముద్దుల కోడలు కుటుంబ పరువును గంగలో కలిపినందుకు వాళ్ళు తల్లడిల్లి పోయారు. ఆ పసివాళ్ళు ఎప్పటికి పెరిగి పెద్ద అవుతారు? తాము చూస్తే జీవిత చరమాంకంలో ఉన్నారు వాళ్ళను పెంచి పెద్ద చేసే ఓపిక తమలో లేదు

# విలువలు

"రవీ! నేను రెండు రోజులు లేస్తే రెండు రోజులు లేవలేను వీళ్ళను నేను పెంచలేనురా!" దీనంగా అంది

రవి మొహం వేదనగా అయిపోయింది

"అమ్మా! నాన్న, నువ్వు, సీతా ఉన్నారు. ఈ పిల్లల్ని పెంచలేరా? నేను ఇంతకాలం అరుణ మాట విని మిమ్మల్ని నిర్లక్ష్యం చేసానని కోపం కాబోలు నాకు బుద్ధి వచ్చిందమ్మా! ప్రేమతో పెంచిన నిన్నూ, నాన్ననూ అశ్రద్ధ చేశాను భార్యే శాశ్వతం అనుకున్నాను నన్ను క్షమించండమ్మా!" రవి తల్లి ఒడిలో తల దాచుకుని కుమిలి కుమిలి ఏడ్చాడు

ఆ కన్నవారి హృదయాలు ఆర్ద్రం అయ్యాయి ఇద్దరూ కొడుకును అనేక విధాలుగా ఓదార్చారు

కొడుకు పిల్లల బాధ్యత ఆ ముసలి దంపతులు స్వీకరించక తప్పలేదు రవి శ్రీహరికోట వెళ్ళి పోయాడు.

★ ★ ★ ★ ★

రవి వెళ్ళిన మర్నాడే దిగులుతో ఉన్న రాజేశ్వరికి జ్వరం వచ్చేసింది ఒక పక్క పసిపిల్లలు, ఆఫీస్‌కి వెళ్ళాల్సిన ప్రసాదరావు పిల్లలు సీత ఎత్తుకుందామన్నా అలవి కావటంలేదు.రాత్రి పడుకొనే వేళకు ఉన్న తండ్రి తెల్లవారి లేచేసరికి కనబడక పోయేసరికి పిల్లలు బెంబేలు ఎత్తిపోయారు ప్రసాదరావు, సీతా ఎంత ఓదార్చినా వాళ్ళు కెవ్వుమంటూ ఏడుస్తున్నారు మంచం మీద అశక్తతగా పడుకున్న రాజేశ్వరికి ఆ పిల్లల్ని ఎలా దారికి తేవాలో అర్థం కావటంలేదు. ప్రసాదరావు ఆఫీసుకు వెళ్ళిపోయాడు పిల్లలకు అన్నం పెట్టాలంటే పెద్ద యజ్ఞం అయ్యేలా ఉందని భయపడసాగింది రాజేశ్వరి

"అమ్మగారూ! నేను వాళ్ళకు అన్నం తినిపించనా!" సీత బెరుకుతనంతో అడిగింది.

అంత బాధలోనూ రాజేశ్వరి మొహం చిట్లించింది తన పిల్లలకు సీత అన్నం పెట్టటం రాజేశ్వరికి ఇష్టం లేకపోయింది. కానీ పిల్లలకు దిగులు తోడు ఆకలి బాధ అధికం అయి మరింత ఏడుపు మొదలు పెట్టారు. రాజేశ్వరికి వాళ్ళకు అన్నం పెట్టే ఓపిక లేకపోయింది

"నానమ్మా! మమ్మల్ని నాన్న దగ్గరకు పంపేయి సుష్మ ఒకటే ఏడుపు

"అన్నం పెట్టనా తల్లీ! రాజేశ్వరి అడిగింది

"వద్దు మేం వెళ్ళిపోతాం" ఒకటే మొండితనం

ప్రసాదరావు మధ్యాహ్నం సెలవు పెట్టి వచ్చాడు పిల్లల్ని చూచిన అతని గుండె తరుక్కుపోయింది భార్య చాదస్తానికి చాలా కోపం వచ్చింది సీతను పిలిచి పిల్లలకు అన్నం పెట్టే పళ్ళెం ఆమెకు ఇచ్చాడు సీత పిల్లల్ని దొడ్లోకి తీసుకు వెళ్ళి ఎలాగో మాయచేసి అన్నం తినిపించింది ఆ పూట గండం గట్టెక్కింది

"రాజేశ్వరీ! నీ చాదస్తంతో ఆ పసివాళ్ళ ప్రాణాలు తీసేలా ఉన్నావు సీత వయసులో ఉన్న పిల్ల ఎలాగో బుజ్జగించి పిల్లలకు అన్నం తినిపించ గలదు. పిల్లల బాధ్యత పూర్తిగా ఆ అమ్మాయికి అప్పగించు" కటువుగా అన్నాడు ప్రసాదరావు

రాజేశ్వరి మౌనంగా తల వూపింది

ఆ రోజు నుండి పిల్లల్ని తనే చూసుకోసాగింది సీత వాళ్ళకు ఆమె అన్నం తినిపిస్తుంటే రాజేశ్వరి గొణుక్కునేది, తమ పిల్లలకు దానిచేత కూడు తినే కర్మ పట్టింది అంటూ.

ప్రసాదరావు సలహా మీద సీత రాజేశ్వరి ఏమన్నా మనసులో పెట్టుకునేది కాదు పిల్లలకు ఆటల్లో అన్నం తినిపించేది వాళ్ళను కంటి రెప్పలా జాగ్రత్తగా చూసుకుంటోంది నెల రోజులు గడిచేసరికి పిల్లలిద్దరూ సీతకు బాగా మాలిమి అయిపోయారు తల్లీ, తండ్రి మీద వాళ్ళకు దిగులు తగ్గుముఖం పట్టింది పోయిన ఆరోగ్యం మళ్ళీ వాళ్ళలో పుంజుకుంది.

ప్రసాదరావుకు తృప్తిగా ఉంది రాజేశ్వరి మనసులో సంతోషంగా అనిపించినా పైకి కనబడనివ్వలేదు.

ఆ రోజు హఠాత్తుగా ప్రమోద్‌కు జ్వరం వచ్చింది రాజేశ్వరి, ప్రసాదరావు కంగారుపడి పడిపోయారు జ్వరంతో బాటు ప్రమోద్ కలవరింతలు ప్రారంభించాడు


సీతను తప్ప ఎవరినీ ప్రమోద్ ఒంటిమీద చేయి వేయనీయటంలేదు పిల్లల్ని సముదాయించ లేక రాజేశ్వరికి విసుగు, దుఃఖం వచ్చేస్తోంది

సీతే ఓపికగా బాబుకు సేవ చేసింది. వాంతులు, మోషన్స్ కూడా మొదలయ్యాయి. అవన్నీ చేసే శక్తి రాజేశ్వరికి లేదు చిన్న పిల్ల అయినా, కన్నబిడ్డ కాకపోయినా సీత బాబుకు అంతా శుభ్రం చేసేది

బాబు దాదాపు పదిహేను రోజులు మంచాన పడ్డాడు

ప్రమోద్‌కు ఆ రోజు పథ్యం తినిపించింది సీత.

"సీతా! మా అమ్మ మమ్మల్ని వదిలేసి వెళ్ళి పోయింది నువ్వూ వెళ్ళి పోతావా?" అడిగింది సుష్మ



"మీ అమ్మ పెద్ద కులం బిడ్డ తగిన అండ వుంది వెళ్ళిపోయింది నేను ఎక్కడకు వెళతాను? దిక్కులేని అనాథను" అంది ఆమె కళ్ళలో బొట బొటా నీళ్ళు కారాయి

అప్పుడే అక్కడకు వచ్చిన ప్రసాదరావు ఆ మాటలు విన్నాడు సీత దగ్గరగా వచ్చి ఆ పిల్ల తల నిమిరాడు

'సీతా! కులంతో పెద్ద బుద్ధి రాదమ్మా! మా కోడలు ఏం చేసింది? పసివాళ్ళను నిర్లక్ష్యంగా వదిలేసి వెళ్ళిపోయింది నీది వేరే కులం అయినా నువ్వు వాళ్ళను చేరదీశావు ఇంతకంటే ఏం కావాలి?

పసిపిల్లలు దేవుళ్ళు వాళ్ళ మనస్సుల్లోనే స్థానం ఏర్పరచుకున్న నువ్వు అనాథవు ఎలా అవుతావు?" అన్నాడు

సీత ప్రసాదరావు మాటలకు తల వంచుకుంది

* * * * *

రాజేశ్వరి మళ్ళీ మంచానపడింది అదే సమయం లో రవి తన స్నేహితుడితో వచ్చాడు

వాళ్ళకు వండి పెట్టే ఓపిక రాజేశ్వరికి లేదు ప్రసాదరావు చివరకు సాహసం చేసాడు. సీతను వంట గదిలోకి తీసుకు వెళ్లాడు.

సీత శ్రద్ధగా వంట చేసింది. రవి, అతని స్నేహితుడికి వడ్డించింది. ప్రసాదరావు సీత వంట చూసి ఆశ్చర్యపోయాడు సీత చాలా బాగా వంట చేసింది

రాజేశ్వరికి ఆ సంఘటన నచ్చలేదు అయినా ఏం అనలేకపోయింది. అస్వస్థత ఆమెను మూగదాన్ని చేసింది ప్రసాదరావు సలహాపై సీతే రాజేశ్వరికి జ్వరం తగ్గాకా మిరియాలచారు, బీరకాయ కూరతో అన్నం పెట్టింది.

పశ్చాత్తాపంతో రాజేశ్వరి కళ్ళలో నీళ్ళు తిరిగాయి కోడల్ని ఘనంగా తెచ్చుకుంటే కోడలు ఏనాడూ అత్తా, మామలకు అన్నం పెట్టలేదు. సీతది వేరే కులం అని దూరంగా ఉంచితే ఆమె ఈ ఇంటికి దిక్కు అయింది

పిల్లలు వచ్చి సీత దగ్గర జేరారు

'రాజేశ్వరీ! అన్నం తిను' ప్రసాదరావు అన్నాడు

"ఏమండీ! మట్టిలో మాణిక్యాలు ఉంటాయని తెలుసుకోకుండా మూర్ఖంగా ప్రవర్తించాను. నన్ను క్షమించండి" గద్గద స్వరంతో అంది రాజేశ్వరి

"ఏమిటి నువ్వు అనేది?" ఆశ్చర్యంగా అడిగాడు ప్రసాదరావు.


"సీత మన కుటుంబానికి ఎంతో చేసింది. నా కోడలి స్థానం ఆమెకు ఇవ్వదలుచుకున్నాను"

ప్రసాదరావు కళ్ళు మెరిసాయి 'ఏమంటావు'? అన్నట్టు సీతను చూసాడు

సీత మొహం రాగరంజితం అయింది. పని ఉన్న దానిలా వరండాలోకి వెళ్ళిపోయింది పిల్లలు ఆమె వెంటబడ్డారు.

"రాజేశ్వరీ! కులంలో ఏమీ లేదని, మనిషికి గుణమే ప్రధానమని తెలుసుకున్నావు. అంతే చాలు!" తృప్తిగా అన్నాడు ప్రసాదరావు రాజేశ్వరి మొహం వికసించింది □

## ధర్మపథం   ధనికులు – దరిద్రులు




ధనం ఉన్నంత మాత్రాన – ఉదారబుద్ధి ఉంటుందని అనుకోరాదు. శ్రీమంతుల లోనే ఉదార బుద్ధి కలవారు తక్కువ. వారికంటే సామాన్యులు –దరిద్రులూ కూడా ఎక్కువ ఔదార్యం చూపగలరు. పుష్కలంగా జీతాలు తెచ్చుకుంటున్న వారి మనస్సులో సత్సంకల్పం జనించవచ్చును. కాని అంతలోనే మనస్సు మారిపోయి ముందుకు చాచబోతున్న చేతిని వెనక్కు లాగి వేస్తుంది. మంచిపని చేయనివ్వదు. ఇది చాలా చోట్ల కానవస్తుంది.

18వ శతాబ్దిలో ఉండిన సుప్రసిద్ధ విద్వత్కవి అడిదం సూరకవికి విజయనగర రాజులిచ్చిన మాన్యాలు ఎండడమే కాని పండడం లేదట! ఆయన దేశాలు తిరిగి రాజులను, ప్రభువులను తన కవిత్వం ద్వారా మెప్పించి డబ్బు సంపాదిస్తూ జీవయాత్ర సాగించేవాడు. ఒకప్పుడు –పాలకొండకు వెళ్లాడు. రాజును దర్శిస్తే ధనం సంపాదించ వచ్చునని అతని ఆశ. ఆ కాలంలో రాజ దర్శనమే దుర్లభం.రాజుదగ్గర ఉన్న వారు సామాన్యంగా రాజదర్శనం కానీయరు. నాలుగయిదు రోజులు అక్కడి వారి నాశ్రయించినా ప్రయోజనం లేక పోయింది. ఎవరో కవిపైదయతలచి, రాజుకు తెలిపినా –సరసుడు కాని ఆ రాజు పట్టించుకోలేదు. అందువల్ల సూరకవి మనస్సులో చాలా బాధపడి "ఈ ఫాటీ పట్టణమేల వచ్చితిని? నా పాపంబు సర్వేశ్వరా!" అని చెప్పుకుని వెనక్కు మళ్లాడు. ఆ పట్టణానికి కొంచెం దూరంలో ఒక పల్లెటూరున్నది. అక్కడ బత్తుల అయ్యన్న అనే పద్మశాలి బట్టలు నేసుకుని జీవించేవాడు. అతడుకొంత చదువుకున్న వాడు. కవులూ, పండితులూ అంటే గౌరవం. ఆ సంగతి సూరకవి విని, అయ్యన్నను ఒకసారి చూచి పోదామని ఆ వూరికి బయలుదేరాడు. ఆ గ్రామాన్ని సమీపించే సరికి ఒకవ్యక్తి గ్రామం నుంచి ఎక్కడికో పోతూ కనబడగా "అయ్యన్న ఊరిలో ఉన్నాడా?"అని అడిగాడు. "తమరెవరండీ!" అని అతడు ప్రశ్నించగా "సూరకవిని" అని కవిఅన్నాడు..ఆ వ్యక్తి అయ్యన్నే! ఆ సంగతి చెప్పక "ఉన్నాడు వెళ్ళండి" అని, తాను మరొక దారిని త్వరగా ఇల్లు చేరుకుని సూరకవి కోసం ఎదురు చూడగా, ఆయన ఆ యింటికి వచ్చాడు. అయ్యన్నని చూచిసూరకవి నిర్ఘాంతపోయి, తనకు దారిలో కనబడిన వ్యక్తి అయ్యన్నేఅని తెలుసుకున్నాడు. అయ్యన్నకు సూరకవి ప్రఖ్యాతి బాగా తెలుసు. అతడు కవికిసాష్టాంగపడి, సన్నని నూలు పంచెలచాపు మధ్య పదహారురూపాయలు పెట్టి మడిచి, ఆచాపు సమర్పించాడు."నేను బీదవాణ్ణి. మిమ్మల్ని ఘనంగా సత్కరించలేక పోయాను" అని అన్నాడు. ఆ సన్మానం చూచి సూరకవి ఆనందబాష్పాలు విడుస్తూ "అయ్యన్నా! ఈ పదహారు రూపాయలూ రాజు లిచ్చేవెయ్యిన్నూటపదహార్ల కంటే ఎంతోవిలువైనవి" అని అంటూ ఆశు పద్యాలుచెప్పి అతణ్ణి దీవించాడు.

ఔదార్యానికి సంపదతో నిమిత్తం లేదు. అయ్యన్న త్యాగం సూరకవి కీర్తితో పాటు ప్రఖ్యాతిని సంపాదించు కొన్నది.

–బులుసు వేంకట రమణయ్య